ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మునీరొద్దీన్

మర్పల్లి, నవంబర్ 7: 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మునీరొద్దీన్ అన్నారు. గురువారం మర్పల్లి గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న మర్పల్లి తండాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ పాండు నాయక్, గోపాల్ నాయక్, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రమేశ్ యాదవ్, వసంత్ కుమార్, తండా వాసులు పాల్గొన్నారు.

సాల్వీడ్ గ్రామంలో..

కులకచర్ల : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సాల్వీడ్‌లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటుహక్కు అనేది ప్రతి ఒక్కరికి వజ్రాయుధంలా ఉపయోగపడుతుందన్నారు. ఓటు హక్కుపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, బాలయ్య, ఏపీఎం శోభ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మురళీధర్

మాజీ సైనికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న మాజీ ఆర్మీ ఉద్యోగులు

వికారాబాద్, నవంబర్ 7: ప్రధాని నరేంద్ర మోదీ 2014లో మాజీ సైనికులకు ఓఆర్‌ఓపీ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని అనంత పద్మనాభ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు యాదయ్య అన్నారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మాజీ సైనికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సైనికులకు ఓఆర్‌ఓపీ ప్రతి ఐదేండ్లకోసారి అదనంగా ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటివరకు అమలు చేయకపోవడంపై మండి పడ్డారు. వెంటనే హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఆర్మీ ఉద్యోగులు సత్యనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామీణుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- బుద్దారంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పెద్దేముల్, నవంబర్ 7: గ్రామీణుల ఆరోగ్యంపై దృష్టి సారించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బుద్దారంలో ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సింహులు సమక్షంలో మహవీర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గార్డెన్ బెంచీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు జాగ్రత్తగా ఉంటూ క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. తాండూరుకు త్వరలో ఈఎస్ఐ దవాఖాన రానున్నదని తెలిపారు. నవంబర్ 14న రూ.200 కోట్లతో ఇంటిగ్రేటేడ్ స్కూల్, రూ.25 కోట్లతో టాటా కన్సల్‌టెన్సీ సర్వీస్ వారి సౌజన్యంతో అడ్వాన్స్ నాలెడ్జ్ సెంటర్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. యువతకు రాబోయే రోజుల్లో ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. తాండూరు-వికారాబాద్ ప్రధాన రోడ్డుకు రూ. 100 కోట్లతో టెండర్లు కొనసాగుతున్నాయన్నారు. ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో లొంక నర్సింహులు చేస్తున్న సేవలు అభినందనీయన్నారు. ప్రతి పంచాయతీకి 4 గార్డెన్ బెంచీలు అందించడానికి నర్సింహులు ముందుకు రావడం సంతోషమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ధారాసింగ్, ఉత్తం చంద్, నాయకులు ఉప్పరి మల్లేషం, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ రియాజ్, ఎల్లారెడ్డి, దాసరి నర్సింహులు, నజీర్, లాల్ రెడ్డి, కిరణ్, ఇసాక్, ప్రకాశ్‌రెడ్డి, మహేశ్, సురేశ్, రాములు యాదవ్, అంజిరెడ్డి, ప్రవీణ్, మహేశ్, సంజు, లక్ష్మణ్, నరేందర్, రవీందర్ రెడ్డి, రాంరెడ్డి, రాములు, డాక్టర్లు, పీఆర్‌వోలు మహేందర్, సుధాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే కుల సర్వే

తాండూరు : పేదల సంక్షేమానికే కుల సర్వే ఎంతగానో దోహదం చేస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 27వ వార్డులో నిర్వహిస్తున్న కుల సర్వే ప్రక్రియను మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్నతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు ఉత్తమ్ చంద్, యూత్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బంటు వేణుగోపాల్, సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

తాండూరు మార్కెట్ కమిటీ నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరిత గతిన అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ కమిటీ భవన నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డితో కలసి పరిశీలించారు.

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి గురువారం ఉదయం తిరుమలలలో లక్ష్మీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పరిగి, నవంబర్ 7

జేవీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్టు

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

వికారాబాద్, నవంబర్ 7: మండల పరిధిలోని జైదుపల్లిలో గురువారం జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం వరలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుపై ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టెస్టులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్, బసప్ప, గోపాల్, రాజేశ్, స్వరూప, పుష్పలత పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమి శుద్ధి పూజలు

పూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కొడంగల్, నవంబర్ 7: బొంరాస్‌పేట మండల కేంద్రంలో సీతారాముల ఆలయ నిర్మాణానికి గురువారం గ్రామస్తులు భూమి శుద్ధి పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా నవగ్రహ పూజలతో పాటు హోమం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెంకట్రాములు గౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

బొంపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రత్యేక అధికారి హన్మంతరావు

దోమ, నవంబర్ 7: రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లాభాలను ఆర్జించాలని మండల ప్రత్యేక అధికారి హనుమంత రావు అన్నారు. మండల పరిధిలోని బొంపల్లిలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన రైతులను అడిగి వారి సమస్యలను తెలుసు కున్నారు. కార్యక్రమంలో ఏపీఎం సురేశ్, ఏవో ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ సురేశ్, మాజీ ఎంపీటీసీ రాములు, గ్రామ సంఘం అధ్యక్షురాలు పికిలీబాయి, సీసీలు నర్సింహులు, జంగయ్య, కార్యదర్శి మీనా, వీవోఏలు, గ్రామస్తులు మల్లారెడ్డి, హైమద్, నర్సింహారెడ్డి, శేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

పత్తిమిల్‌లో కొనుగోళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, నవంబర్ 7: పత్తి కొనుగోలు సమయంలో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. గురువారం మండల పరిధిలోని నీటూరు గేటు వద్ద ఉన్న విజయ కాటన్ మిల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పత్తి మిల్ నిర్వాహకులతో మాట్లాడుతూ.. నిర్ణయించిన ధరల ప్రకారం కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్, ఏవో లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళ ఆత్మహత్య

పరిగి, నవంబర్ 7: ఒంటరి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్‌లో జరిగింది. ఎస్సై సంతోశ్‌కుమార్ తెలిపిన వివరాలు.. పరిగి మండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన జయమ్మను గడిసింగాపూర్‌కు సంద్రాస వెంకటయ్యకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఒక కుమారుడు అభిలాశ్ ఉన్నాడు. 13 ఏండ్ల క్రితం భర్త వెంకటేశ్ చనిపోయాడు. జయమ్మ కొడుకును చూసుకుంటూ ఒంటరిగా బతుకుతున్నది. రెండేండ్లుగా ఆమె పరిగిలోని సర్కారు దవాఖానలో కాంట్రాక్టు పద్ధతిన ఆయాగా పని చేస్తున్నది. గురువారం ఉదయం 8 గంటల ప్రాంతంలో జయమ్మ కు మారుడు అభిలాశ్ తన మేనమామ సత్తయ్యకు ఫోన్ చేసి రాత్రి అమ్మ ఇంట్లో పడుకున్నదని, తలుపులు కొడితే తీయడం లేదని చెప్పాడు. ఆయన అక్కడికి వెళ్లి ఇంటి పైకప్పు బండలు తీసి చూడగా జయ మ్మ దూలానికి చీరతో ఉరి వేసుకొని చనిపోయింది. పనిచేసే చోట తోటి సిబ్బందితో ఇటీవల గొడవ జరిగిందని, ఉద్యోగం మానేస్తానని చెప్పిందని సమాచారం. లేక ఒంటరి జీవితంతో విరక్తి చెంది చనిపోయిందా తేలాల్సి ఉన్నది. జయమ్మ అన్న సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HELPERS

★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME

★ I, KASULA PANDU, S/o. Anjaiah Goud, Age: 44y., DOB: 26-06-1980, for the purpose Change of Name in Aadhar Card, due to Parental mistake, shall henceforth be known as KASULA PANDU GOUD, S/o. Kasula Anjaiah Goud.
NT-Jella

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సీజ్ చేసిన వాహనాలకు డిసెంబర్ 2న వేలం

వికారాబాద్, నవంబర్ 7: వికారాబాద్ జిల్లాలో వివిధ కేసుల సందర్భంగా సీజ్ చేసిన పలు వాహనాలను డిసెంబర్ 2న బహిరంగంగా వేలం వేస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో చాలా రోజుల నుంచి పలు కారణాలతో సీజ్ చేసిన వాహనాలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు పేర్కొన్నారు. వేలం లో పాల్గొనే వారు దరఖాస్తుకు రూ.500, డిపాజిట్ కోసం రూ.1,000 నగదు చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం వికారాబాద్ ఫోన్ నంబర్ 9848528441ను సంప్రదించాలని తెలిపారు.

వార్డుల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, నవంబర్ 7: మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో గురువారం పలు అభివృద్ధి పనులను చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజులారమేశ్, ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 22, 23 వార్డుల్లో పైపులైన్ పనులు, సింటెక్స్ ట్యాంకుల ఏర్పాటు, 24వార్డులో యూజీడీ పైపులైన్, మ్యాన్‌హోల్స్ పనులను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్ కుమార్, కౌన్సిలర్లు కిరణ్ పటేల్, కలాల్ ప్రభావతి, డీఈ రాకేశ్ రెడ్డి, నాయకులు సదానంద్ రెడ్డి, సురేశ్‌గౌడ్, సర్పరాజ్, ఆనంద్, జాకీర్, సిద్దిక్, ఇర్ఫాన్, అజీ పాషా, రజాక్, బాబ్జీ, ఉమాకాంత్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

కడ్తాల్, నవంబర్ 7: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, నాయకులు నర్సింహ, అనిల్, ఆంజనేయులు, చెన్నయ్య, వెంకటేశ్‌యాదవ్, మాణిక్యరెడ్డి, శేషనాయక్ ఉన్నారు.

PUBLIC NOTICE

Members of General Public are hereby informed that the my client **Smt. Kandra Sreeleela,** D/o. Kandra Harinanda Babu, Age: 41 yrs., Occ: Software Engineer, R/o. Flat No. 106, I-Floor, Mahalakshmi Estates, Rajiv Nagar, Yousufguda, Hyderabad, who is the absolute owner and possessor of property bearing Open Plots No. 470, Adm. 273 Sq.yds. in Sy.No. 18, 20, 21, 23, 24, 45, 48, 49, 50, 51, 61, 62, 63, 530, 554 and 556, situated at Lakshmi Mega Central City Nandigam Village, Gram Panchayat, Kothur Mandal, Mahabubnagar District, Shadnagar, Sub-Registration District, Mahabubnagar, which she had acquired/purchased under Registered Sale Deed, Document No. 4088 of 2007. That Mrs. Kandra Sreeleela has Lost the Original Sale Deed Document No. 4088 of 2007 pertaining to the above said Plot while shifting the house, within the limits of Police Station Borabanda. In the event of the said original Sale Deed is found by any of the member of the general public, they are requested to kindly hand over the document to the undersigned. In such an event the said person would be rewarded suitably by the my client and my client also given police complaint with the Borabanda Police Station about the lost document.
THOMAS LLOYD, Advocate
Office: # 5-9-314/1, First Floor,
St. Joseph's Cathedral Premises,
Gunfoundry, Hyderabad,
Ph: 9849179263.

Union Bank of India | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది : 22-11-2024 సాయంత్రం 04.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.

ఈ క్రింద సూచించిన వివరములు తేది: 07-11-2024 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేది: 08-11-2024 తరువాత హోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.

బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు

వికారాబాద్ బ్రాంచ్, వికారాబాద్ జిల్లా

క్ర.సం.	రుణగ్రస్తుని పేరు	ఖాతా నం.	మొత్తం బరువు (గ్రా.లలో)
1	కంకల మల్లేషం	061316540001363	22.00

షరతులు : 1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటనపూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) ఆకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదుపరి అక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంపందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/- తేది: 22-11-2024 ఉ॥ 10:00 గం.ల నుండి 04:00 గం॥ లోపు పైన తెల్పిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) పొచ్చు పాటుదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధిపతిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.

తేది : 08-11-2024 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విషపు ఎర తయారీ విధానంపై అవగాహన

అనంతరెడ్డిపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో బాబ్యానాయక్

దోమ, నవంబర్ 7: వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చపురుగుల నివారణను విషపు ఎరలను వెదజల్లడం ద్వారా నివారించవచ్చని ఏఈవో బాబ్యానాయక్ అన్నారు. మండల పరిధిలోని అనంతరెడ్డిపల్లి గ్రామంలోని రైతు రాజేందర్‌రెడ్డి వేరుశనగ పంట పొలంలో చీడపీడల యాజమాన్యంలో భాగంగా విషపు ఎరల తయారీ విధానంపై రైతులకు ఏఈవో అవగాహన కల్పించారు. విషపు ఎర తయారీకి ఎకరానికి 20 కిలోల వరి తవుడు,రెండు కిలోల బెల్లం, ఒక లీటరు క్లోరీపైరిపాస్ లేదా మోనోక్రోటోఫాస్‌ను తవుడులో కలిపి ఒక రోజంతా పులియబెట్టి మరు రోజు ఈ మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండలుగా చేసి ఉదయం, సాయంత్ర పు వేళల్లో వారానికి రెండు సార్లు పొలంలో వెదజలితే పొగాకు పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చపురుగుల ఉధృతిని నివారించవచ్చని సూచించారు. పంట పొలంలో ఆముదం మొక్కలను వేసుకోవడం ద్వారా కూడా వీటి ని నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు రాజేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

పులుమద్దిలో కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో వినయ్‌కుమార్

వికారాబాద్, నవంబర్ 7: ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇంటింటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రతి ఒక్క రూ సహకరించాలని ఎంపీడీవో వినయ్‌కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని పులుమద్దిలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని సూచించారు. ఆయన వెంట ఎంపీవో తదితరులు ఉన్నారు.